తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 200
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
శనివారం 02-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

# ఆపరేషన్ గ్రేటర్ సక్సెస్సేనా..



2లో

జయభేరి, హైదరాబాద్, మార్చి 1 :

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగు లోక్సభ స్థానాలను దక్కించుకునే పొలిటికల్ పార్టీలు దృష్టిసారించాయి. ఇందులో ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాలను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్లాన్తో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే గత వారం రోజులుగా ఇతర పార్టీల నుంచి నేతలను చాప కింద నీరులా సైలెంట్గా కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారు. గ్రేటర్లోని బీఆర్ఎస్ కీలక లీడర్లను ఒక్కొక్కరిగా కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ బలంగా ఉందని చెప్పాలి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 39 స్థానాలు గెలిస్తే.. అందులో 16 స్థానాలు గ్రేటర్ హైదరాబాద్లోనివే ఉన్నాయి. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 అసెంబ్లీ స్థానాల్లో ఏ ఒక్కటీ గెలవకపోవడం కొసమెరుపు.



## రైతులకు దన్నుగా నిలవడమే ధ్యేయం

జయభేరి, హైదరాబాద్, మార్చి 1 :

ప్రధానమంత్రి ఫసల్బీమా యోజనలోకి తిరిగి తెలంగాణ రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాగు రంగంలోని ప్రతికూలతలు తట్టుకుంటూ రైతులకు రక్షణగా నిలిచేందుకు 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' (పీఎంఎఫ్బీవై)లో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పీఎంఎఫ్బీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఎంఎఫ్ బీవైలో 2016 నుంచి 2020 వరకు తెలంగాణ ఉన్న విషయం, ఆ తర్వాత నాటి ప్రభుత్వం దాని నుంచి ఉపసంహరించుకున్న తీరుపై చర్చ జరిగింది. పీఎంఎఫ్బీవైలోకి రాష్ట్ర ప్రభుత్వం తిరిగిచేరడంతో వచ్చే పంట కాలం నుంచి రైతులు ఈ పథకం నుంచి పంటల బీమా పొందనున్నారు. పీఎంఎఫ్ బీవైతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పంటలు నష్టపోయినప్పుడు సకాలంలోనే పరిహారం అందుతుందని రితేష్ చౌహాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రైతు కేంద్రిత విధానాల అమలుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి రఘునందన్రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



## వేసవికి ముందే.. భానుడి భగభగ...

- వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండకపోతే ప్రాణాలకే ముప్పు: డాక్టర్ లిల్లీ మేరి

జయభేరి, సిద్దిపేట మార్చ్ 1:

వేసవికి ముందే ... ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటల నుంచి వేసవి తీవ్రత పెరిగిపోతుంది. నేటి బిజీ జీవితంలో ఎండకు బయటకు రాకుండా ఉండలేని పరిస్థితి. అయితే, ఎండలో ఎక్కువగా తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. వేసవిలో ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వడదెబ్బ తగిలిన

..మిగతాది 2 లో

## ధరణి క్లియరెన్స్ అడుగులు

జయభేరి, హైదరాబాద్, మార్చి 1:

ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది.. ఈనెల 9వ తేదీ వరకు.. ఈ డ్రైవ్ కొనసాగనుంది. ఇందు కోసం... తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ వరకు అధికార వికేంద్రీకరణ చేస్తూ నిన్న (గురువారం) మార్గదర్శకాలు రిలీజ్ చేసింది. తహశీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)లకు అధికారాలను బదలాయించింది. ఏ స్థాయి అధికారికి ఏయే అధికారాలు ఉంటాయనేది మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. ధరణి పోర్టల్లో 2 లక్షల 45వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. పట్టాదారు పాస్పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకుపైగా అప్లికేషన్లు ఉన్నాయి. 17 రకాల

..మిగతాది 2 లో



## సునీతే.. చేవేళ్ల చెల్లెమ్మా

జయభేరి, హైదరాబాద్, మార్చి 1:

లోక్సభ అభ్యర్థుల ఎంపికపై తెలంగాణ కాంగ్రెస్ పంథా మారిందా? రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత దూకుడుగా కనిపిస్తున్న హస్తం పార్టీ.. ప్రత్యర్థి పార్టీల కన్నా ముందే అభ్యర్థులను ప్రకటించాలని ప్లాన్ చేస్తోందా? కోస్గి బహిరంగ సభలో మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థిగా వంశీ చంద్ రెడ్డిని ప్రకటించిన సీఎం.. తాజాగా చేవెళ్ల సభలో సునీతా మహేందర్ రెడ్డి.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పడం వెనుక ఉద్దేశమేంటి?పార్లమెంట్ ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ ఫోకస్ పెంచింది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 14 గెలవాలని

..మిగతాది 2 లో

## జై తెలంగాణ అని నినాదం చేస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా..?

2లో

- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం
- స్వయంగా ఎస్పీ అంబర్ షాతో ఫోన్ లో మాట్లాడిన కేటిఆర్
- కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్న కేటీఆర్
- న్యాయస్థానాలు, మానవహక్కుల సంఘాలను ఆశ్రయిస్తామని స్పష్టీకరణ
- పరకాల ఘటనలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన కేటిఆర్
- గులాబీ సైనికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ
- కార్యకర్తలు ఏమాత్రం అధైర్యపడొద్దని భరోసానిచ్చిన కేటిఆర్




## మిస్ ఇండియా కన్నుమూత




జయభేరి, అగర్తలా, మార్చి 1 :

మిస్ ఇండియా త్రిపుర 2017 రింకీ చక్మా క్యాన్సర్ తో పోరాడుతూ కన్నుమూశారు. చనిపోయేనాటికి ఆమె వయసు 28 ఏళ్లు. గత రెండేళ్లుగా క్యాన్సర్ తో పోరాడుతున్న ఈ మాజీ బ్యూటీ క్వీన్ చివరకు ఆ వ్యాధితో కన్నుమూసింది. రింకీకి ఊపిరితిత్తులు, తలలో క్యాన్సర్ సోకడంతో బ్రెయిన్ ట్యూమర్ ఏర్పడింది. ఊపిరితిత్తులు పనిచేయకపోవడంతో రింకీని సాకేత్ లోని మ్యాక్స్ ఆస్పత్రిలోని ఐసీయూలో చేర్పించారు.నివేదికల ప్రకారం.. ఆమెను వెంటిలేటర్ పై ఉంచారు. దురదృష్టవశాత్తూ ఆమె ఆరోగ్యం క్షీణించడంతో రింకీ తుది శ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు, అంతిమ సంస్కారాలకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మిస్ ఇండియా ఆర్గనైజేషన్ ఇటీవల సోషల్ మీడియా పోస్ట్ ద్వారా విచారాన్ని వ్యక్తం చేసింది. "ఒక అసాధారణ మహిళ, రింకీ నిజంగా శక్తివంతురాలు. అందరి పట్ల దయగల మనిషి అని పేర్కొంది. ఈ పోటీలో మిస్ బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే బిరుదుతో సత్కరించినట్లు తెలిపింది. 2022లో తనకు ప్రాణాంతక ఫైలోడెస్ ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని జనవరిలో రింకీ ఇన్స్టాగ్రామ్లో పేర్కొంది. గత రెండేళ్లు తరచుగా ఆసుపత్రిలో చేరడం చాలా కష్టంగా ఉందని రింకీ తన అభిమానులకు తెలిపింది. వాటిని రిసీవ్ చేసుకోవడానికి తాను చాలా బలహీనంగా ఉన్నానని, తనకు కాల్ చేయడానికి బదులుగా సందేశం పంపాలని ఆమె తన శ్రేయోభిలాషులను కోరింది. మీ ప్రార్థనల్లో నన్ను స్మరించుకోండి. ప్రతి ఒక్కరికీ ప్రేమను, స్వస్థతను పంచుతోంది' అని రింకీ రాసుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## ఆపరేషన్ గ్రేటర్ సక్సెస్సేనా..

దీంతో రానున్న లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకుని కాంగ్రెస్ గ్రేటర్ పై పట్టు సాధించుకోవాలని చూస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాలతో పాటు మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, చేవేళ్ల లోక్ సభ స్థానంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకే వస్తాయి. నాలుగు లోక్ సభ స్థానాలపై రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు టీపీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక నివేదికను సమర్పించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ నివేదికపై రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షితో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడునాలుగు దఫాలుగా చర్చలు జరిపి పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ఎన్నికల వ్యూహంలో భాగంగానే జీహెచ్ఎంసీ మాజీ మేయర్, బీఆర్ఎస్ నేతలు తీగల కృష్ణారెడ్డి, బొంతు రామ్మోహన్, తీగల అనితారెడ్డిలను కాంగ్రెస్లో చేర్చుకోవడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. హైదరాబాద్ కు చెందిన మరో బీఆర్ఎస్ మహిళా నేత సైతం త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కేవలం 18.3 శాతం ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. రేవంత్ టీపీసీసీ చీఫ్ అయ్యాక జరిగిన గ్రేటర్ ఎన్నికల్లోనూ పెద్దగా ఫలితం రాలేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నాయకత్వం కొత్త అభ్యర్థిని బరిలోనిలిపే అవకాశం ఉంది. ఎంపీ సీటుకు సంబంధించి స్పష్టమైన హామీ తర్వాతే బొంతు రామ్మోహన్ కాంగ్రెస్లో చేరినట్లు సమాచారం. సికింద్రాబాద్ అభ్యర్థిగా బొంతు రామ్మోహన్ ను ఖరారు చేసినా ఆశ్చర్యం లేదు. జనాభాలో ముస్లిములు 59 శాతం ఉన్న హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిపేందుకు ప్రజాధరణ మెండుగా ఉన్న మైనారిటీ నేత కోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. గత లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిని గెలిపించడం తెలంగాణ ముఖ్యమంత్రికి ప్రతిష్టాత్మకంగా మారింది. మల్కాజ్గిరి, చేవెళ్లతో పాటు ప్రతి లోక్ సభ స్థానానికి ఇద్దరు నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరుగుతుంది. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ద్వారా పార్టీ అధిష్ఠానం వద్ద మరోసారి మెప్పు పొందేందుకు రేవంత్ రెడ్డి తన పూర్తి శక్తిని వద్దుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే జరిగితే రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణలో మరింతగా బలపడుతుంది. అందుకే సర్వశక్తులు ఒడ్డటం ఖాయంగా కనిపిస్తోంది.

## జై తెలంగాణ అని నినాదం చేస్తే..

పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి కేటీఆర్ పరామర్శించారు. పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ అంబర్షాతో ఫోన్ లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని... పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటిఆర్ స్పష్టంచేశారు. పరకాల వంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ పునరావృతమైనా పార్టీ యంత్రాంగం చూస్తూ ఊరుకోబోదమని కేటిఆర్ స్పష్టంచేశారు.

## సునీతే.. చేవేళ్ల చెల్లెమ్మా

టార్గెట్ పెట్టుకున్న చేయి పార్టీ.. అభ్యర్థుల ప్రకటనపై వడివడిగా అడుగులు వేస్తోంది. స్క్రీనింగ్ కమిటీ, సెలక్షన్ కమిటీ వంటి సంప్రదాయ పద్ధతులు ఏవీ పట్టించుకోకుండానే ఒక్కొక్క నియోజకవర్గానికి అభ్యర్థులను ప్రకటిస్తూ కొత్త విధానానికి తెరతీస్తోంది తెలంగాణ కాంగ్రెస్.ప్రజల సమక్షంలో పార్లమెంట్ అభ్యర్థులను ప్రకటించడం ద్వారా తమ అభ్యర్థులకు ప్రజా మద్దతు ఉందనే సంకేతాలు ఇస్తోంది కాంగ్రెస్. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని కోస్గిలో జరిగిన బహిరంగ సభలో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్రెడ్డిని ప్రకటించారు సీఎం రేవంత్రెడ్డి. సహజంగా ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. కానీ, హైకమాండ్ నుంచి పూర్తి స్వేచ్ఛ తీసుకున్న ముఖ్యమంత్రి తనదైన స్టైల్లో అభ్యర్థులను నిర్ణయించడం ఆసక్తికరంగా మారింది. మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్రెడ్డి పేరును నేరుగా ప్రకటించిన సీఎం.. చేవెళ్ల జన జాతర సభలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని పరోక్షంగా తెలియజేశారు. వికారాబాద్ జడ్పీ చైర్పర్సన్ సునీతా మహేందర్రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పడం ద్వారా ఆమె వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీ చేస్తారని స్పష్టత ఇచ్చినట్లైంది. అంతేకాకుండా సీఎం మాట్లాడుతున్నంతసేపు సునీతా మహేందర్రెడ్డి ఆయన పక్కనే నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తూ కనిపించారు.తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలవకపోతే ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున.. అభ్యర్థుల ఎంపికపై పకడ్బందీగా వ్యవహరిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని అభ్యర్థులను నిర్ణయిస్తున్నారు. పార్టీ బలంగా ఉన్నచోట ముందుగా అభ్యర్థులను ప్రకటించాలని భావిస్తున్నారు. అదే సమయంలో పార్టీ కాస్త బలహీనంగా ఉన్నచోట కొత్త వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రాలేదు. దీంతో రంగారెడ్డి జిల్లా పరిధిలోని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ.చేవెళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలనే లక్ష్యంతో మాజీ మంత్రి మహేందర్రెడ్డిని కాంగ్రెస్లోకి చేర్చుకున్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పారు. ఇలా బలమైన నేతలను పార్టీలోకి ఆకర్షిస్తున్న హస్తం పార్టీ పెద్దలు చేవెళ్లలో గెలుపు గుర్రంగా మహేందర్రెడ్డి భార్య సునీతను బరిలోకి దింపాలని నిర్ణయించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమైన చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నదే టార్గెట్గా పావులు కదుపుతున్నారు కాంగ్రెస్ పెద్దలు.ఇలా పార్టీలోకి వలసలు ప్రోత్సహిస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలనుకుంటన్న కాంగ్రెస్ పార్టీ.. నియోజకవర్గాల వారీగా మంత్రులు, సీనియర్లకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతానికి రెండు సీట్లపై స్పష్టత ఇచ్చిన హస్తం పార్టీ.. త్వరలో మిగిలిన సీట్లకు అభ్యర్థులను ప్రకటించే చాన్స్ ఉందంటున్నారు. మొత్తానికి టార్గెట్ 14లో కాంగ్రెస్ ప్లాన్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందనేది చూడాలి.

# నువ్వు మగాడివైతే..!?

## కేటీఆర్ మాటలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఫైర్..

**తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో నిమగ్నం అవుతూ ఉన్న తరుణంలో ప్రతిపక్షంలో కూర్చున్న టిఆర్ఎస్ పార్టీ నేతలకు ఏం చేయాలో తోచక కాలేశ్వరం ప్రాజెక్టుకు నల్లగొండ సభకు అంటూ ఏదేదో ఉద్యమాలకు తెరలేపుతున్నారు. తాజాగా మేడిగడ్డ టూరుకు కేటీఆర్ ప్లాన్ చేసుకున్న నేపథ్యంలో పార్లమెంటు ఎలక్షన్లో సీఎం ఉద్దేశిస్తూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఎలా అర్థం చేసుకోవాలో 'జయభేరి' అందిస్తున్న సమగ్ర అక్షర అస్త్రం కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణ...**




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి మూడు నెలలు ముచ్చటగా కొలువుదీరిన సమయంలో డిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఫ్రస్టేషన్ పెరిగిపోతుంది అంటూ మీడియా సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కేటీఆర్ మాట్లాడిన మాటలను తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టారు. ఇంకోవైపు మేడిగడ్డకు సందర్శనకు వెళ్తున్న ప్రతిపక్ష నేతల బస్సు జనగామ శివారులో టైరు పంచరై ప్రమాదం తప్పించుకొని సచ్చాం రా దేవుడా అంటూ వేరే బస్సులో నేతలు మేడిగడ్డకు పయనం అయ్యారు.. శకుని ముహూర్తం అంత బాగా లేనట్టుంది మేడిగడ్డ కాదు పోవాల్సింది కేటీఆర్ ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రికి పోవాలి అంటూ కాంగ్రెస్ నేతలు చురకలు అంటిస్తున్న ఇంకోవైపు కేటీఆర్ ఏమీ తగ్గకుండా ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి పైనే మాటల అస్త్రాలను ఎక్కుపెట్టారు...

నువ్వు మగాడివైతే రేవంత్ రెడ్డి నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మల్కాజ్గిరి ఎంపీ గా మళ్లీ పోటీ చెయ్ నేను సిరిసిల్ల ఎమ్మెల్యేగా రాజీనామా చేసి మల్కాజిగిరిలో నీ మీద పోటీ చేస్తా అంటూ విసిరిన సవాల్ను స్వీకరించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్ర పదజాలంతో తిప్పి కొట్టారు... నువ్వు మగాడివైతే నువ్వు మగాడివైతే అంటూ మాటిమాటికి మాట్లాడిన కేటీఆర్ మాటలు ఫ్రస్టేషన్లో ఏం చేయాలో ఏం మాట్లాడాలో తోచక నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. మేడిగడ్డకు ప్రయాణమైన టిఆర్ఎస్ నేతల పరిస్థితి చూసుకుంటే రాష్ట్రంలో ఉండలేక ఖాళీగా ఇంట్లో కూర్చోలేక అటు పదవి లేక అధికారం కోల్పోయి ఏది పడితే అది మాట్లాడుతూ ఒకసారి ఆటోలో వెళుతూ ఇంకొకసారి బస్సులో వెళ్తూ ఇలా రకరకాల డ్రామాలకు తెరలేపుతున్నారు.

ఏకంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశిస్తూ సీఎం పదవి కాంక్ష ఇంకా పోలేనట్టుంది నాలుగు చోట్ల సీఎం అని రాసిపెట్టుకొని అక్కడికి వెళ్ళినప్పుడల్లా సంతృప్తి పడు అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. దీన్నిబట్టి చూస్తే గతంలో ఇదే టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా పదవిని అనుభవించిన వేముల వీరేశం తనకు ఎలాంటి భిన్నాభిప్రాయం వచ్చిందో తెలియదు కానీ ఏకంగా టిఆర్ఎస్ను ఒంటి చేత్తో చెడుగుడు ఆడిస్తున్నాడు.. ఇక కేటీఆర్ మల్కాజ్గిరి పోటీ ఈ రెండిటి మధ్య వ్యత్యాసాన్ని పోలుస్తూ గతంలో ఇదే బిఆర్ఎస్ పైనే మల్కాజ్గిరి ఎంపీగా రేవంత్ రెడ్డి గెలిచి నిలిచిన మగాడు అంటూ మా సీఎం గారిపై కాదు నేనే వచ్చి పోటీ చేస్తా అంటూ నలుగురు ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సందర్భాన్ని విశ్లేషించుకుంటే బిఆర్ఎస్ నేతలు ఎంపీ ఎలక్షన్ల తర్వాత ఇక ఆ డ్రామాల కంపెనీ పూర్తిగా కల్లాస్ అవుతుందనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి..

పార్లమెంటు ఎన్నికలు తెలంగాణ రాష్ట్రాన్ని అంతగా శాసించకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరిన ఈ నేపథ్యంలో ఎలాగైనా కాంగ్రెస్ ఎంపీలను తప్పకుండా గెలిపించుకోవాలని ఉద్దేశంతో గట్టిగా ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో కొంత తడబడుతున్న ప్రజలకు ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేర్చాలి అన్న ఉద్దేశంతో ముందుకు సాగుతోంది... ఇంకోవైపు భూ లావాదేవీలకు సంబంధించి ఎల్లారీస్ లను ఎత్తివేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం ఆ ప్రక్రియ ముందుకు కొనసాగుతున్న ఇంకోవైపు ప్రతిపక్షాలలో ఉన్న టిఆర్ఎస్ నేతల తీరు చూస్తే వాళ్ళ ముఖాల్లో అసహనం అధికారం కోల్పోయిన బాధ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఎలాగైనా అధికార పార్టీ కాంగ్రెస్ను ఇరకాటంలో పెట్టాలని రోజుకో సమస్యను తీసుకొస్తున్న ప్రతిపక్ష నేతలకు రాత్రులు నిద్ర పడుతుందో లేదో తెలియదు కానీ ఉద్యమాలను అణచివేసిన ఆ పార్టీయే ఇవ్వాలా ఉద్యమానికి తెర లేపుతున్న సందర్భాన్ని చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు అనిపిస్తుంది. నిండు శాసనసభలో కేసీఆర్ నాయకుడిగా లేకపోవడం ఆ బాధ్యతని హరీష్ రావు కడియం శ్రీహరి కేటీఆర్ తీసుకొని మాట్లాడుతుండడం ఎవరు నమ్మిన నమ్మకపోయినా టిఆర్ఎస్ పార్టీ ఇక కనుమరుగవ్వక తప్పదు అనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అది పార్లమెంటు ఎలక్షన్ల తర్వాత బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగైపోక తప్పదు అంటే సందేహం ఏమీ లేదు. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తూ మంత్రులను కాకా పడుతున్న సందర్భాలు లేకపోలేదు.

నువ్వు మగాడివైతే అని అంటున్న కేటీఆర్ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల మాట తీరు చూస్తుంటే అందులో చేసిన అనుభవం ఆ ఫ్రస్టేషన్ తట్టుకోలేక గట్టిగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి రెడీగా ఉన్నట్టు కనిపిస్తోంది. అయినా రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఎవరు ఉండరు అనేది ఎంత సత్యమో... టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలను చూస్తే మనకి ఇట్టే అర్థం అయిపోతుంది. తాజాగా పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఒక్కో ఉద్యమానికి తెర లేపుతున్న ప్రతిపక్ష పార్టీ విఆర్ఎస్ తలపెట్టిన ప్రతి ఒక్క పని సఫలీకృతం కాలేకపోతోంది.

మల్కాజ్గిరి ఎంపీ స్థానాన్ని దక్కించుకోవడానికి టిఆర్ఎస్ పార్టీ బాగా దృష్టి పెడుతున్న కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో రేవంత్ రెడ్డి ఎంపీగా పోటీ చేసి గెలిచి ఇవ్వాళ సీఎం గా ఆయన తీరు చూస్తుంటే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని అక్కడ గెలిపించుకోవాలని దృఢంగా నిశ్చయించుకుంటున్నట్టు సమాచారం. ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ చేజారితే ఇక ఆ పార్టీకి మరో 10 ఏళ్ల వరకు భవిష్యత్తు లేనట్టే... ఏది ఏమైనా అధికారంలోపు కాంగ్రెస్ పార్టీ వచ్చి మూడు నెలలు కాకముందే నానా రభస చేస్తున్న ప్రతిపక్ష పార్టీలో కూర్చున్న టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాద్ధాంతం చూస్తే ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు కనిపిస్తోంది. నిజానికి పది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమాలపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి విషయంలో అవినీతి ఎంత జరిగిందో తెలుసుకునే పనిలో నిమగ్నం అవుతూ ఇంకోవైపు ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా పయనిస్తోంది.

ఈ నేపథ్యంలో కేటీఆర్ మాటలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల మాటల ఫైర్ డిఆర్ఎస్ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మేడిగడ్డ కాదు నువ్వు పోవాల్సింది ఎర్రగడ్డకు అంటూ పదేపదే సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న కేటీఆర్ ది నేమ్ పట్టించుకోకుండా బస్సుల్లో ఆటోల్లో తిరగడం జనాలతో మమేకమవడం చిన్న దొరకు అలవాటవుతుంది. తన తండ్రి కెసిఆర్ తెలంగాణకే పెద్దదిక్కు తెలంగాణ జాతిపిత అని చెప్పుకుంటున్న నిండు శాసనసభలు కాలేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న చేతపత్రంపై మాట్లాడడానికి కూడా శాసనసభకు రాకపోవడం తన ఓటమికి ముఖ్య కారణం అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎత్తిపొడుస్తున్న కేసీఆర్ ఇంతవరకు ఒక కామెంట్ చేయకపోవడం గమనార్హం... ఆ బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీసుకున్న రాబోయే రోజుల్లో తెలంగాణకు ప్రతిపక్ష పార్టీలో కూర్చోడానికైనా సీట్లు ఉంటాయో లేవో తెలియకుండా టిఆర్ఎస్ పార్టీలోని నేతలు కాంగ్రెస్ గూటికి చేరే అవకాశం నిండుగా కనిపిస్తున్న సందర్భంలో ఆ పార్టీ మను కూడా భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో ఊహించుకుంటేనే అంధకారంలోకి వెళ్తున్నట్టు కనిపిస్తోంది.... ఏది ఏమైనా మల్కాజ్గిరి ఎంపీ స్థానం నుంచి రేవంత్ రెడ్డి తో పోటీ చేసే అర్హత కేటీఆర్ కు లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఘంటాపరంగా చెబుతున్న రాజకీయ దుమారాన్ని రేపడానికే కేటీఆర్ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నాడు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు....



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## వేసవికి ముందే.. భానుడి భగభగ...

తర్వాత అప్రమత్తంగా ఉండకపోతే ప్రాణాలకే ముప్పుగా మారుతుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి హెచ్చరించారు.

**లక్షణాలు:** ఎండలో ఎక్కువగా తిరిగే వారిలో నీటి శాతం తగ్గిపోతుంది. శరీరంలో సత్తువ కోల్పోవడం, నీరసం,బరువు తగ్గటం,చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి.కండరాలు పట్టేయడం,తలనొప్పిగా ఉండటం, కళ్ళు బైర్లు కమ్ముతాయి. కొంతమందిలో విపరీతంగా జ్వరం రావడం, సొమ్మసిల్లి పోతుంటారు. మూత్రం పచ్చగా వస్తుంటే వడదెబ్బకు సూచిక గా భావించాలి. అందరిలో నోరు, నాలుక ఎండిపోయే అవకాశం ఉంది. చివరిగా వడదెబ్బ (హీట్ స్ట్రోక్) తగులుతుంది అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

**ఇలా చేయొద్దు:** వేసవికాలంలో మద్యం సేవించకపోవడం మంచిది. రోడ్లపై విక్రయించే పానీయాలు సేవించవద్దు. రోడ్లపై అమ్మేఆహార పదార్థాలు తీసుకోవద్దు. మాంసాహారం తగ్గించి తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీళ్లు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. ప్రతిరోజు కనీసం 10నుంచి 15గ్లాసులు నీళ్లు తాగాలి. రోజుకు రెండుపూటలా స్నానం చేయాలి. బయట పడుకునే వారు దోమతెరలు వినియోగించాలి. ఇంటి కిటికీలు తెరిచే ఉంచాలి అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

**వడదెబ్బ తగిలితే... :** వడ దెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశాలు, చుట్టూ నీడకు చేర్చాలి. గాలి వెలుతురు ప్రసరించే ప్రదేశాల్లో పడుకోబెట్టాలి. చల్లటి దుస్తులు కప్పాలి. శరీరం వేడిగా ఉంటే తడి వస్త్రముతో శుభ్రంగా తడవాలి. ఉప్పు, పంచదార కలిపిన నీళ్లను గంట గంటకు తాగించాలి. బాధితులు అపస్మారక స్థితిలో ఉంటే నీటిని తాగించవద్దు. కొందరికి వడదెబ్బ తగిలినప్పటికీ చెమట రాదు. ఇటువంటి వారు ఎక్కువగా నీళ్లు తాగాలి. కొందరిలో ఫిట్స్ వచ్చి, కోమాలోకి జారుకుంటుంటారు. వారిని వెంటనే ఆంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించాలి అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

**డీ హైడ్రేషన్ కాకుండా జాగ్రత్త పడాలి :** ఎండలో తిరిగే వారిలో నీటి శాతం తగ్గిపోతుంది. దీంతో వారు త్వరగా వడదెబ్బ బారిన పడతారు. అలాగే డీ హైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది. నాలుక పై తడి తగ్గటం వల్ల పొడిగా మారుతుంది. తరచుగా పెదాలు తడుపుకునే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వారికి వెంటనే నీటి శాతం పెంచే ప్రయత్నం చేయాలి . బాధితులు డీ హైడ్రేషన్కు గురైతే బీపీ తగ్గిపోతుంది. రక్తప్రసరణలో తేడా రావటం వల్ల గుండె, కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో ఇతర అవయవాల పనితీరులో మార్పులు చోటు చేసుకుంటాయి. ఇలాంటి వారిని వెంటనే ఆస్పత్రులకు తరలించి చికిత్సలు అందించాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**ఈ జాగ్రత్తలు పాటిస్తే... :** ఉదయం 10గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. ఏమైనా పనులు ఉంటే ఉదయం, సాయంత్రం సమయాల్లో చేసుకోవాలి. తప్పనిసరిగా బయటకు వెళ్లేవారు ముందుగా సాధ్యమైనంత వరకు ఎక్కువ నీటిని తాగాలి. ఎండకు రక్షణగా గొడుగు, టోపీలు, హెల్మెట్ ను ధరించడం మంచిది. వేసవిలో లూజుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఉద్యోగులైన భార్యాభర్తలు ఇంట్లో ఉండే వృద్ధులు, చిన్నపిల్లలకు అందుబాటులో మంచినీళ్లు ఉంచాలి. మూత్రం పచ్చ రంగులో ఉంటే సాధారణ రంగుకు మారేంతవరకు నీళ్లను తాగుతూనే ఉండాలి. ఆల్కహాలు, స్పైసీ ఫుడ్, కాఫీ, టీ, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీములకు దూరంగా ఉండాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసము, కొబ్బరి నీళ్లు, రాగి అంబలి, నిత్యము తాగటం మంచిది. కీర, దోస, పుచ్చ పండు తినడం మంచిది లేదా వాడితో తయారు చేసిన జ్యూసులు తాగాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

## ధరణి క్లియెరన్స్

మాడ్యూల్స్ సవరణకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 2లక్షల 45వేలు. రికార్డుల అప్డేషన్ పేరుతో నిషేధిత జాబితా పార్ట్బిలో 13 లక్షల ఎకరాలున్నాయి. కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్లో... ఈ పెండింగ్ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపించనున్నారు అధికారులు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం... ప్రతి మండలంలో రెండు, మూడు బృందాలు ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో ఆఫీసులో ఏర్పాటు చేసే బృందానికి తహసీల్దార్ గానీ డిప్యూటీ తహసీల్దార్ గానీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు గానీ నేతృత్వం వహిస్తారు. ఆన్లైన్లో అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. ఒకవేళ దరఖాస్తుదారుడు తగిన డాక్యుమెంట్లను సమర్పించకపోతే... వాటిని తెప్పించుకుంటారు. అవసరమైతే పొలాలు, స్థలాల దగ్గరకు వెళ్లి పరిశీలిస్తారు. డేటా కరెక్షన్లు ఉంటే... వెంటనే చేసేస్తారు. కాస్త పెద్ద సమస్య అయితే... ఒక నివేదిక రెడీ చేసి సీసీఎల్ఏకి పంపుతారు. ఆ సమస్య పరిష్కారం ఎంతవరకూ వచ్చిందో... వాట్సాప్ ద్వారా దరఖాస్తుదారులకు మెసెజ్లు పంపుతారు. సమస్య పరిష్కారం అయ్యాక... మొత్తం సమాచారాన్ని ఆన్లైన్లో భద్రపరుస్తారు. దరఖాస్తుదారుడి భూమి విలువ 5 లక్షల రూపాయల లోపు ఉంటే ఆర్డీవో.. 5 లక్షల నుంచి 50 లక్షల లోపు ఉంటే కలెక్టర్లు, 50లక్షలకు పైబడి ఉంటే సీసీఎల్ఏ ఆ దరఖాస్తులను పరిష్కరిస్తారు. ఇందు కోసం వారికి కాలపరిమితి కూడా పెట్టారు. తహశీల్దార్ ఏడు రోజులు, ఆర్డీవో 3 రోజులు, అదనపు కలెక్టర్ 3 రోజులు, కలెక్టర్ ఏడు రోజుల్లో... పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంటుంది. ఆర్డీవో స్థాయి అధికారికి టీఎం 33లోని డేటా కరెక్షన్, మిస్సింగ్ సర్వే నంబర్లు, విస్తీర్ణం, సర్వే నంబర్ల మిస్సింగ్ల పరిష్కార బాధ్యతలు అప్పగించారు. ఆర్డీవోలు తహసీల్దార్ ద్వారా విచారణ జరపాలి. తహసీల్దార్ ఇచ్చిన నివేదికలు, ఆర్డర్లను పున:పరిశీలించాలి. ఒకవేళ దరఖాస్తును తిరస్కరిస్తే... అందుకు గల కారణాలను వివరించాలి. తహసీల్దార్, ఆర్డీవోల స్థాయిల్లో జరుగుతున్న పురోగతిని కలెక్టర్లు, జిల్లాల వారీ పురోగతిని సీసీఎల్ఏ (పర్యవేక్షించాల్సి ఉంటుంది. మొత్తంగా... ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. అధికారులు వారికి కేటాయించిన మాడ్యూళ్లలోని దరఖాస్తుల పరిష్కారంపై... తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పెండింగ్ దరఖాస్తు ఒక్కటి కూడా లేకుండా... సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుంది తెలంగాణ ప్రభుత్వం.

# బన్సీలాల్పేట మెట్ల బావి నీటిని తాగేందుకు చూడాలన్నది మా కల

- బన్సీలాల్పేట స్టెప్వెల్లో ఎఫ్ఎల్ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది
- తెలంగాణ రాష్ట్రంలోని 300 మెట్ల బావులన్నీ పునరుద్ధరించబడతాయని ఆశిస్తున్నాం: కల్పనా రమేష్
- భవన్ యొక్క పూర్తి రూపం భూమి(నేల), గగన్(ఆకాశం), వాయు(గాలి), అ(అగ్ని) అగ్ని, N అంటే నీర్(నీరు): అక్షత్ గుప్తా

**జయభేరి, హైదరాబాద్, మార్చి 01:**

ఎఫ్ఎల్ఓ (FICCI లేడీస్ ఆర్గనైజేషన్) శుక్రవారం సాయంత్రం బన్సీలాల్పేట్ స్టెప్ వెల్లో పురాణాలు, వారసత్వం, సంస్కృతి, నీటి సంరక్షణ యొక్క అపూర్వ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కల్పనా రమేష్ మాట్లాడుతూ.. మెట్ల బావులకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అవి మనకు నాటి చరిత్రను గుర్తు చేస్తాయి. దేశంలో కొన్ని వందల సంవత్సరాల నాటి 3000 మెట్ల బావులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 300 మెట్ల బావులు ఉన్నాయి.

18 నెలల శ్రమ తర్వాత బన్సీలాల్పేట మెట్ల బావి పునరుద్ధరించబడింది. ఇది 22 లక్షల లీటర్ల వరకు, ఏటా కొన్ని కోట్ల నీటిని నిల్వ చేయగలదు. మెట్ల బావులు ప్రాంతంలో వరదలను తగ్గిస్తాయి. బన్సీలాల్పేట మెట్టు బావిని తాగునీరుగా మార్చడమే మా కల అని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 300 మెట్ల బావులు అతి త్వరలో పునరుద్ధరించబడాలని కల్పన ఆకాంక్షించారు. బన్సీలాల్పేట మెట్ల బావి పునరుద్ధరణ విజయగాథ న్యూఢిల్లీలో ప్రతిధ్వనించింది, హైదరాబాద్లోని రాష్ట్రపతి నిలయంలో ఒక పురాతన మెట్టు బావిని పునరుద్ధరించడానికి వారు మమ్మల్ని ఆహ్వానించారు, ఆమె పంచుకున్నారు. నీరు ఒక అందమైన సహజ వనరు అని ఆమె ముగించారు.



అక్షత్ గుప్తా పురాణాల నుండి పవిత్రమైన కథలను పంచుకున్నారు. అతను మిథాలజీ & హెరిటేజ్కి ఒక స్నీక్ పీక్ ఇచ్చాడు. 'భగవాన్' అంటే ఏమిటో వివరిస్తూ ఆయన BH (భూమి) మట్టి, A (అగ్ని) అగ్ని, G (గగన్) ఆకాశం, WA (వేయు) గాలి, N (నీర్) నీరు. భగవాన్ పంచబూత్ తప్ప మరొకటి కాదు. అతను మన చుట్టూ ఉన్నాడు. అతను ప్రతిచోటా ఉన్నాడు. ఎఫ్ఎల్ఓ చైర్పర్సన్ శ్రీమతి రీతూ షాతో ఆయన సంభాషణలో ఉన్నారు. ముగింపులో ఆకృతి కథక్ కేంద్రం ద్వారా కథక్ ప్రదర్శన, మహిషాసుర మర్దిని స్తోత్రం వారి ప్రదర్శనకు హైలైట్గా నిలిచింది. పురాణాలు, వారసత్వం యొక్క లోతుల్లోకి మేము ఆకర్షణీయమైన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు మంత్రముగ్ధత, అద్భుతాల రంగంలోకి అడుగు పెట్టమని ప్రేక్షకులను సుమారు 150 మందిని కోరినట్లు రీతూ షా తన ప్రారంభ వ్యాఖ్యలలో తెలిపారు. యుగయుగాలుగా నాగరికతలను రూపుమాపిన పురాణాలు, ఇతిహాసాలను అన్వేషించేటప్పుడు మన సాంస్కృతిక వారసత్వం యొక్క గొప్ప వస్త్రాలలో మునిగిపోండి.







## మేడిగడ్డకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు

**జయభేరి, ఉప్పల్ :**

బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డకు బయలుదేరారు. కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు ఇతర ముఖ్య నేతలు దాదాపు 200 మంది బస్సులో పయనమయ్యారు. ఈ టూర్లో భాగంగా అన్నారం బ్యారేజ్ను కూడా సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డితో తెలంగాణ భవన్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ లోని విహరిక కాలనీ లో UGD అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. విహరిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కార్యదర్శి రాజు కుమార్ నాయక్, రవీందర్ రెడ్డి, రామకోటి, రామాంజనేయ రెడ్డి, విజయ్, జవహర్ రెడ్డి, మంజుల, రవీందర్ యాదవ్, ప్రవీణ్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


**జయభేరి, మేడిపల్లి**

## అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి లోని HMDA లే అవుట్ కు హద్దులలో ఉన్న ప్లాట్లు ఆక్రమణకు గురి అవుతున్న కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుంగతుర్తి రవి నేత్రుత్వంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను పరిశీలించటం జరిగింది. వీటిని కబ్జాలు చేసి అక్రమంగా కట్టడాలు చేపట్టిన భూ బకాసురుల పైన సమగ్ర సమాచారం తో కలెక్టర్ కి కంప్లైంట్ చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్, పవన్ గౌడ్, నగేష్, రంజిత్ రెడ్డి, ఐలేష్ యాదవ్, జంగా చారీ, కవిడె కుమార్, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టిప్పర్ను ఢీకొట్టడంతోనే లాస్య నందిత మృతి

**హైదరాబాద్ మార్చ్ 1:**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓఆర్ఆర్పై జరిగిన ప్రమాదంలో టిప్పర్ను ఢీకొట్టడంతోనే లాస్య నందిత మృతిచెందారని గుర్తించారు. కారును ఢీకొన్న టిప్పర్ను పటాన్చెరు పోలీసులు గుర్తించారు. టిప్పర్ను సీజ్చేసిన పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. గతనెల 23న పటాన్చెరు పరిధిలోని ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలోని ఓఆర్ఆర్పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మరణించారు. ఆమె ప్రయాణిస్తున్న కారు.. గుర్తుతెలియని వాహనాన్ని వెనుక నుంచి ఢీకొని అదుపు తప్పి రెయిలింగ్ను బలంగా ఢీకొంది. దీంతో వాహనం ముందువైపు ఎడమ భాగం నుజ్జునుజ్జయింది. కారు నడుపుతున్న ఆమె పీఏ ఆకాశ్ (26) తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న నందిత ఘటనా స్థలంలోనే మృతిచెందిన విషయం తెలిసిందే.

## యువత సన్మార్గంలో నడవాలి

- 3వ తేదీన జరిగే బహిరంగ సభకు ముస్లింలు భారీగా హాజరు కావాలి
- జల్సే ఇస్తేక్సల్ రామజాన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**జయభేరి, ఇల్లందు :**

జల్సే ఇస్తేక్సల్ రమాజాన్ " మార్చి 3 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు బొజ్జయిగూడెం ఎస్ ఎస్ గార్డెన్ నందు ఏర్పాటు చేయు గొప్ప ఇస్లామిక్ ఆధ్యాత్మిక బహిరంగ సభను ఇల్లందు పట్టణ, పరిసరప్రాంత ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయాలని మౌలానా ఎం. వి: ముజామిల్ సాహెబ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇందిరా నగర్ లోని మస్తాబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ సభకు హాజరయ్యే మహిళలకు పరదా ఏర్పాటు కూడా చేయడం జరిగింది అన్నారు. అధిక సంఖ్యలో యువత రావాలని పిలుపునిచ్చారు. ఈ సభ మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు మౌలానా ఇనాయతుళ్ళ రషీద్ అధ్యక్షతన సమావేశం జరిగింది జల్సే ఇస్తేక్సల్ రామజన్ "ముస్లిం ప్రజానీకం తప్పక జల్సాకు రావాలని కోరారు. యువత మద్యం సిగరెట్, మాదాక దవ్యాలు, రేపులు, దొంగతనాలు, హత్యలు చేస్తూ తన జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు అని తెలిపారు. ఈ భారీ ఇస్లామిక్ ఆధ్యాత్మిక బహిరంగ సభ ముఖ్య ఉద్దేశం యువత సన్మార్గంలో ఉంచాలని ఏర్పాటు కోసమే సభ ఉద్దేశం అన్నారు. దీనిలో ఖురాన్ తిలావత్ నమాజ్ రంజాన్ ఉపవాస దీక్షలు నుంచి సమాజంలో యువత పాత్ర గురించి అదే విధంగా తల్లిదండ్రుల పట్ల యువత ఎలా నడుచుకోవాలి తదితర అంశాలపై సభలో ప్రస్తావించడం జరుగుతుందన్నారు. మౌలానా రిజ్వాన్ సాహెబ్ ఖురాన్ ఏం చెప్తుంది..? రంజాన్ లో ఉపవాస దీక్షలు ఎందుకు ఉండాలి..? యువత చెడు మార్గంలో కాకుండా సన్మార్గంలో ఎందుకు నడవాలి..? అన్న వాటి పై సభలో వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇనాయతుల రషీది, ప్రభుత్వ ఖాజీ హఫీజ్ ఇబ్రహీం, హబీబ్, అమానతుల్లా, గని తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం

- 2024-25 సంవత్సర అంచనా బడ్జెట్
- 23 అంశాలతో కూడిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన 2024, 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం 23 అంశాలతో కూడిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2024, 25 సంవత్సర అంచనా బడ్జెట్, 2023, 24 సంవత్సర సవరణ బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

**ప్రధానంగా చర్చించిన అంశాలు :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 100% చెత్త రహితంగా తీర్చిదిద్దడానికి మరో ముందడుగు వేస్తూ ITC స్వచ్ఛంద సంస్థలతో నగర పరిధిలో ఉత్పత్తి ఆయ్యే పొడి చెత్త నిర్వహణకు సంబంధించి MOU ఒప్పందం చేసుకోబోతున్నట్లు తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలందరూ నగర స్వచ్ఛతలో భాగస్వామ్యం అవుతుండటం అభినందనీయమన్నారు.

**"బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)"**

నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పెరుగుతున్న కాలుష్యం, దాని ప్రమాదకరమైన ప్రభావాలు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాటి నివారణకు "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)" లను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసామన్నారు. చిన్న చిన్న ఫంక్షన్లలో కూడా ప్రజలు ప్లాస్టిక్ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీని వల్ల పెద్దఎత్తున వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి, కావున పుట్టినరోజు వేడుకలు, వివాహం, ఇతర పార్టీలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రణ చేయడానికి వీటిని వినియోగించుకొని స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరు.

**పద్దుల వివరాలు:**

010424 అంచనా ప్రారంభ నిలువ (మున్సిపల్ సాధారణ నిధులు) రూ 40.29 లక్షలు

**2024, 2025**

పన్నులపై ఆదాయం అంచనా
2010.00లక్షలు
ఇతర పన్నులపై ఆదాయం అంచనా
2652.00లక్షలు
మొత్తం = 4702.00 లక్షల

నాన్ ప్లాన్ గ్రాంట్ల పై అంచనా ఆదాయం
695.80లక్షలు
ప్లాన్ గ్రాంట్ల పై అంచనా ఆదాయం -
15.00లక్షలు
ఇతర గ్రాంట్లపై అంచనా ఆదాయం
360.00లక్షలు
మొత్తం = 5773.09 లక్షలు

**2024, 2025**

అంచనా వ్యయం (గ్రాంట్లు కలుపుకొని)
5700.61 లక్షలు
31032025 నాటికి మిగులు అంచనా నిల్వ
= 72.48 లక్షలు

పీర్జాదిగూడ నగరాన్ని మోడల్ సిటీ గా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు నాలుగు సంవత్సరాల నుండి పారదర్శక పాలన అందిస్తూ మెరుగైన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని దిశానిర్ధేశం చేయడం జరిగింది. నగర పరిధిలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది.




జంతు జనన నియంత్రణ, వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఓయూ చేసుకోవడం జరిగిందని వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు మరింత విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యూ.పీ హెచ్ సీ. బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.

నగర పరిదిలో తాగునీటి సమస్య లేకుండా క్రమంతప్పకుండ మంచినీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే పీర్జాదిగూడ 50 లక్షల నీటి నిల్వ సామర్థ్యం, మేడిపల్లి లో 20 లక్షలు, పర్వతాపూర్ లో 20 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రిజరాయర్లు నిర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మంచి నీటి సమస్య తీర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే అవసరమైన చోట కొత్త పైప్ లైన్ తో పాటు జంక్షన్ నిర్మించడం అవసరముందని వాటిని జలమండలి అధికారులు ప్రత్యేక దృష్టి కేటాయించి పూర్తి చేయాలని కోరారు. నగర పరిధిలో HMWS&SB ద్వారా మంచి నీటి సరఫరా జరుగుతున్నందున గతంలో గృహాలకు మంచి నీటి కనెక్షన్ ఉండి CAN నెంబర్ లేనివారు తప్పని సరిగా జలమండలి అధికారులను సంప్రదించి CAN నెంబర్ తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

నగర పరిదిలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు పీర్జాదిగూడ నుండి కచావాని సింగారం వరకు 26 కోట్లతో నిర్మితమవుతున్న 4 లైన్ల రోడ్డు పనులు, రూ 110 కోట్లతోచేపట్టిన స్ట్రోం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు, మినీ ట్యాంక్ బండ్ (పీర్జాదిగూడ పెద్ద చెరువు) చుట్టూ వాకింగ్ ట్రాక్ (నెక్లెస్ రోడ్డు) నిర్మాణం మొదలైన పనులు త్వరిత గతిన పూర్తి చేసేవిదంగా అవసరమైన నిధులు మంజూరు చేయాలని అవసరమైతే పాలక మండలి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి గారికి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు, మానేజర్ జ్యోతి, HMWS & SB DGM నిర్మల, AE తిరుపతి, టౌన్ ప్లానింగ్ ACP శ్రీనివాస్, AE బిక్షపతి, RO శ్రీనివాస్ రెడ్డి, UPHC డాక్టర్ ప్రతిభ, డాక్టర్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## 2024, 25 బడ్జెట్ సమావేశం ఏర్పాటు

- బడ్జెట్ ను ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం
- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి




**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన 2024 25 బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 202425 సంవత్సర నికి గను అంచానా ఆదాయం 22కోట్ల 41లక్షల 89 వేలు, అంచానా వ్యయం 22కోట్ల 36లక్షల 3వేల రూపాయల బడ్జెట్ ను ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది అలాగె శానిటేషన్ వేకిల్స్ మెయింటెనెన్స్, రైడింగ్ వెహికల్, పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించీ చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు లలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తూన్న మని తెలిపారు అనంతరము మున్సిపల్ కార్మికులకు కొత్తగా తడి పొడి చెత్త డబ్బాలు, గొడ్డళ్లు, కొడవళ్ళు, పరలు ఆప్రాన్ లు, గౌజు లు అందచేశారు. ఈ కార్య క్రమం లో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్డి కౌన్సిలర్లు గొంగల్ల మహేష్, సింగి రెడ్డీ సాయి రెడ్డి, బలగోని వెంకటేశ్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్, మోటుపల్లి పోచమ్మ అబ్బవతిని సరితా, బద్దం మమత, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలి, దాసరి శంకర్, AE నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, అకౌంటెంట్ మనీమ్, జూనియర్ అసిస్టెంట్ లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడి అవమానకరం..
# ప్రశ్నిస్తే దాడి చేస్తారా...

- జర్నలిస్టుల మీద దాడి జరిగితే అది సమాజంపై దాడి జరిగినట్టే...
- ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కోల్పోతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి....
- అరుణ్ కుమార్ త్యాగి అనే జర్నలిస్టుపై దాడి చేసిన కోతాడి గోపి అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి...
- మేడ్చల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల నిరసన దీక్ష...

**జయభేరి, మేడ్చల్:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జర్నలిస్టుపై దాడి జరిగిన సందర్భంగా ఒక ప్రైవేట్ న్యూస్ చానల్ సీఈవో అరుణ్ కుమార్ త్యాగి అనే జర్నలిస్టుపై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడ్డది మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరులు ఈ ఘటనకు పాల్పడ్డారని పెద్ద ఎత్తున జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షలు చేస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే దాడికి పాల్పడ్డ కోతాడి గోపి అతని అనుచరులను పార్టీ నుంచి తొలగించాలని రౌడీయిజం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమర్ తో సహా అనేకమంది జర్నలిస్టులు నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి దాడులు ఇకముందు జరిగితే తీవ్ర పరిణామాలకు కారకులు అవుతారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. జర్నలిస్టు బాధితుడు అరుణ్ కుమార్ త్యాగి మాట్లాడుతూ కోతాడి గోపి వారి అనుచరులు జవహర్ నగర్ ప్రాంతాల్లో రౌడీయిజం అరాచకం అల్లర్లు సృష్టిస్తున్నారని జర్నలిస్టుని అని చూడకుండా నాపై దాడి చేయడం అవమానీయమైన సంఘటన అంటూ ఇలాంటి వారిని సమాజంలో తిరగనీయకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు.జర్నలిస్టులపై జరిగే దాడిని ప్రతి ఒక్క జర్నలిస్టు తీవ్రంగా ఖండించాలని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

- ధరణి లో నమోదయిన సమస్య ల పరిష్కారంలో అధికారులు దృష్టి సారించాలి - విజయేందర్ రెడ్డి



**జయభేరి, మార్చి 1 :**

ధరణి వెబ్ సైట్ లో నమోదయిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 వ తేదీ నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శామీర్ పేట్ లోని తహశీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువు లోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరును ఆయన పరిశీలించారు. అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహశీల్దార్ యాదగిరి రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న, ఆర్ ఐ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుమలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా అధ్యాపకులు కృషి చేయాలి

- జిల్లాలో ప్రభుత్వ కళాశాలల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలి - కలెక్టర్ గౌతమ్



**జయభేరి, మార్చి 1 :**

ప్రభుత్వ కళాశాలల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్స్ లతో కళాశాలలో మౌలిక వసతులు, నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మల్కాజ్ గిరి, కూకట్ పల్లి మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి తక్షణమే నిర్మాణం జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా మల్కాజ్ గిరి లో ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, అంతేకాక విద్యార్థులకు సరిపడ స్థలం, మరియు నీటి వసతి లేదని కళాశాల ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దీనిపై స్పందించిన కలెక్టర్ సత్వరమే కళాశాల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం లో జరిగిన ప్రవేశాల గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరం లో కూడా అన్ని డిగ్రీ కోర్సుల్లో విద్యార్థులు శాతాన్ని పెంచి ఉత్తీర్ణత పెరిగేలా చర్యలు తీసుకోవాలని కళాశాలల ప్రిన్సిపల్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ అలివేలు మంగమ్మ, శైలజ, సునీత, సుమలత, కో ఆర్డినేటర్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూ.. తూ... మంత్రం!? కంగు తిన్న ఖల్నాయక్...

- పొక్కలు పెట్టారు సరే.. మరి కూల్చేదెప్పుడు సార్..!?
- ఖల్ నాయక్ మాటలుకు మీరు కంగు తిన్నరా ఏంటి సార్.!?
- రాజకీయ ఒత్తిడి మిమ్మల్ని ఆపుతుందా సార్!?
- కలెక్టర్, మున్సిపల్ కమిషనర్... సగం సగం పని ఏంది సార్!?
- ఈ పని పై జర నజర్ పెట్టండి... అంటూ మండిపడుతున్నారు స్థానిక జనాలు...

**జయభేరి, నాగారం:**

నాగారం మున్సిపల్ లో అక్రమ నిర్మాణాలకు నెలువుగా మారిపోతుంది.అని జయభేరి దినపత్రిక అన్ని ఆధారాలతో ప్రచురించిన కథనానికి ప్రతిస్పందించిన కమిషనర్ చక చక అక్రమ నిర్మాణాన్ని ఇదిగో తూ.. తూ.. మంత్రంగా అక్కడ అక్కడ రెండు మూడు హోల్స్ పెట్టి చేతులు దులుపుకున్నారు.
రాజకీయ అండ చూసుకొని మునిసిపల్ అధికారులు చైర్మన్లు అండగా నిలబడుతూ ఈ అక్రమ నిర్మాణదారుడు కి దారులు బార్లాగ తెరుస్తున్నారు. ఇంతకాలం పర్మిషన్ లేకుండా ఎలా కట్టుకుంటావో చూద్దాం అన్న వారిపై ఏం చేసుకుంటావురా? చేసుకో పో!? నువ్వు ఎంత? నీ బతుకు ఎంత? అనే మాటలతో రౌడీయిజాన్ని చెలాయిస్తూ నాగారం మున్సిపల్ లో అక్రమ నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ దందాలు జోరుగా కొనసాగిస్తున్న వారిపై మున్సిపల్ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా జయభేరి దినపత్రికలో ఖల్నాయక్ అనే టైటిల్ తో నాగారం మున్సిపల్ ఏం చేస్తుంది? అని ప్రశ్నించిన కథనానికి మునిసిపల్ కమిషనర్ అక్కడక్కడ పొక్కలు పెట్టి చేతులు దులిపేసుకున్నరు. ఏడున్నర అంతస్తుల ఈ పెద్ద బిల్డింగు పూర్తిగా అక్రమ నిర్మాణమే.. దీనికి మున్సిపల్ పర్మిషన్ అక్కర్లేదు! ఇటువైపు అధికారులు ఎవరూ చూడరు!? చూసిన ఏం చేయలేరు?






అన్న ధోరణిలో ఈ ఖల్ నాయక్ నిర్మించిన ఈ అక్రమ నిర్మాణాన్ని వార్త కథనాల ప్రభావం వల్ల మున్సిపల్ సిబ్బంది ఒత్తిడి మేరకు కొద్దిగా తూ...తూ అనిపించారు. కానీ అసలు మొత్తం పూర్తిగాఎందుకు కూల కొట్టలేదు?
అనే వాదనలు గట్టిగా వినపడుతున్నాయి. నాగారం మెయిన్ రోడ్డు ఆవేశ రెస్టారెంట్ పక్కనే ఉన్న ప్లాట్ నెంబర్ 10 లోని 678 గజాల భూమిలో జి ప్లస్ టు పర్మిషన్తో నాలుగు అంతస్తుల భవనం. అది పూర్తిగా






ఇప్పుడు విత్ఔట్ పర్మిషన్తో ఏడున్నర అంతస్తుల భవనంగా మారిపోయింది. ఇదే అక్రమ నిర్మాణం పై జయభేరి ప్రశ్నించిన తరుణంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో సహా కొద్దిగా కూలగొట్టినట్టు బహు గొప్పగా నటించి అక్కడక్కడ చర్యలు తీసుకొని చేతులు దులిపేసుకున్నారు. అయ్యా మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ గార్లు మరి పూర్తిగా చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? అని కంప్లైంట్ దారుడు ఆరోపిస్తూ తన బాధను విన్నవించుకుంటున్నాడు. పది రోజుల్లో రెండున్నర కోట్ల రూపాయలను ఇస్తా!? అని చెప్పిన పెద్దమనిషి ఖల్నాయక్ ఇంతవరకు డబ్బులు ఇవ్వకపోగా, ఎలా ఏడున్నర అంతస్తుల భవనం? కట్టి అందరిని తన వైపు తిప్పుకున్నడు . ఈ వైనాన్ని చూస్తుంటే వారెవ్వా కాసులకు కక్కుర్తి పడే కాలంలో అధికారులు మాత్రం ఏం చేస్తారు? అన్న వాదన బలంగా వినిపిస్తోంది... పైసా ఫెకో తమాషా దేకో... అంటే ఇదేనేమో

# లంచాలు ఇచ్చుకో...
## ఎంచక్కా అక్రమ బహుళ అంతస్తుల నిర్మించుకో..

- దమ్మైగూడ టిపిఓ చేతివాటం...
- అందిన కాడికి దండుకుంటున్న
- అసిస్టెంట్ భువనేశ్వర్..!?
- లబోదిబోమని మొత్తుకుంటున్న బాధితులు....
- ప్రగతి నగర్ మెయిన్ రోడ్డు పై అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు!?
- కోర్టు అనుమతులను తారుమారు చేస్తున్న నయా చోర్ లు.....!?

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అక్రమ నిర్మాణాల జోరు ఊపందుకుంటుంది. తాజాగా దమ్మైగూడ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను తానే దగ్గర ఉండి నిర్మించుకోండి అంటూ టౌన్ ప్లానింగ్ అధికారి, అసిస్టెంట్ ఇద్దరు కలిసి తమ పెత్తనం చెలాయిస్తున్నారు. ఒకవైపు కోర్టులలో కేసులు ఉండగానే అందిన కాడికి దండుకుంటూ నిర్మాణాలకు యదేచ్ఛగా పర్మిషన్లు తానే అందిస్తున్నాడు..
ఇక వివరాల్లోకెళితే దమ్మైగూడ మున్సిపాలిటీలో ప్రగతి నగర్లో కొన్ని కేసులు కోర్టులో ఉండగానే దాదాపు 30 40 నిర్మాణాలు యదేచ్ఛగాకొనసాగుతున్నాయి. ఎందుకంటే అందిన కాడికి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి, అసిస్టెంట్ ఇద్దరు కలిసి.. కోర్టు కేసులో ఉండగానే అప్లికేషన్ ఫైల్ రిజెక్ట్ చేయడం, కోర్టు కేసు ఉంది అంటూ ఆ వంక పెట్టుకొని ఒక్కొక్క పర్మిషన్ కి "లక్షల" రూపాయలను లంచాలుగా దండుకుంటున్న ఎవ్వరు దీనిపై నోరు మెదపడం లేదు.? పైసలు



OFFICE OF THE DAMMAIGUDA MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,
Sri. APPALA ABHILASH
S/o ANJANEYULU
H.NO-5-30/4,BUSSAPUR,BALKONDA,NIZAMABAD, 503218

| | |
|---|---|
| Application No / Permit No | 361968/DMGA/0026/2024 |
| Date | 10-01-2024 |

Sir/Madam,

Sub: Dammaiguda Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 125.4 Sq.Mtrs (149.98 Sq.Yds) consisting of Ground Floor + 1 Upper Floor situated at Plot No: B-35 EAST PART, Street/Road: BLOCK-B, Locality: PRAGATHI NAGAR, Survey No: 575 , 576, 578, 579 AND 582, Dammaiguda(V), Keesara(M), Dammaiguda, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:361968/DMGA/0026/2024 dated: 10-01-2024
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein.

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri APPALA ABHILASH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | B-35 EAST PART |
| 2 | Survey No | 575 , 576, 578, 579 AND 582 |
| 3 | Approved LRS | 21740/LPS/ZO-1/GTKR/HMDA/2008 |
| 4 | Street | BLOCK-B |
| 5 | Village Name | Dammaiguda |
| 6 | Locality | PRAGATHI NAGAR |
| 7 | Mandal Name | Keesara |


ఇస్తేనే పర్మిషన్ అప్రూవల్ అవుతుంది, పైసలు లేకపోతే రిజెక్ట్ అవుతుంది!?
ఇది ఇక్కడ సర్వసాధారణం అయిపోయింది. ప్రగతి నగర్ మెయిన్ రోడ్డు పై అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న టిపిఓ అధికారి అతని అసిస్టెంట్ ఏమాత్రం అటువైపు చూడరు? వెళ్లరు? పట్టించుకోరు? బహుళ అంతస్తుల నిర్మాణాలు కూల్చివేయమని కోర్టు ఆర్డర్లో ఉన్న కోర్టు ఆర్డర్ను బేకతార్ చేస్తూ కేవలం నోటీసుతో సరిపెడుతూ అక్రమార్కులకు రాజకీయ ప్రజా ప్రతినిధులకు తొత్తుగా మారి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న టీపిఓ అధికారి అతని అసిస్టెంట్ చేసే అవినీతి పని చూస్తే ముక్కున వేలుసుకోవాల్సిందే. కేవలం నోటీసుతో సరిపెడుతూ రాజకీయ నాయకులకు అక్రమ నిర్మాణదారుల నుంచి కరెన్సీ కట్టలకు ఆశపడి తమ విధిని మరచిపోతున్నారు. ఇక సాధారణ ప్రజానీకం వద్ద లక్షల డబ్బులు వసూలు చేస్తూ యదేచ్ఛగా అవినీతి సొమ్ముకు ఆశపడుతూ జల్సాలు చేస్తున్నారు.. పైసల కోసం ఎంత పాడు పని చేయడానికి అయినా వీరి ఇరువురు సై అంటూ సంకలు గుద్దుకుంటారు.
ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే..!? నువ్వు వెళ్లి పర్మిషన్కు అప్లై చేసిన పైసలు కూడా నీకు రిటర్న్ రాకుండా చేస్తాను!? నేనంటే ఏందో తెలుసా!? నీకు అంటూ హుకుం చెలయిస్తూ బెదిరింపులకు దిగుతాడు... ఈ... టి పి ఓ..!?
జల్సా రాయుళ్లకే ఈర్ష పుట్టేలా జల్సా చేసే సదరు ఈ అధికారి, తన అసిస్టెంట్ ల అవినీతి చేష్టలను చూసి సాధారణ ప్రజలు ముక్కున వేలేసుకుంటూ ఏం చేయలేక అడిగింది ఇచ్చేస్తూ తమ పనులను చేసుకుపోతున్నారు.. కీసర మండలం దమ్మైగూడ ప్రగతి నగర్ లో 575, 576 578, 579 మరియు 582 సర్వేలలో కోర్టు అనుమతులు లేకున్నా కేవలం నోటీసులు అందిస్తూ ఏదేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణానికి దారులు చూపుతున్న ఇలాంటి టిపిఓ అతని అసిస్టెంట్ చేస్తున్న ఆగడాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయి... దీంతో సాధారణ ప్రజలు పర్మిషన్ తీసుకోవాలి అంటే టి పి ఓ దగ్గరికి శరణ కోరుతూ, తన అసిస్టెంట్ ను కాకా పడితే అందినంత ఇచ్చుకో అందిన కాడికి దోచుకో అన్న చందాన చేతివాటాన్ని చూపిస్తున్నారు. ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రాధేయపడుతున్నారు...

# అక్రమ షెడ్ నిర్మాణం

- అడ్డుకునేవారు నిద్రాణం...
- రాంపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు ప్రధాన రహదారి పక్కనే యదేచ్ఛగా అక్రమ కట్టడాలు..
- చర్యలు తీసుకునేవారు కునుకు నిద్రపోతున్నారు...
- కమిషనర్ జర నజర్ వేయండి

**జయభేరి, నాగారం:**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణం జోరుగా జరుగుతున్న వార్త కథనాలను గత కొంతకాలంగా మీడియా ప్రచురిస్తున్న నేపథ్యంలో నాగారం మున్సిపల్ కమిషనర్ అక్రమ షెడ్యూల్ నిర్మాణాలను కూల్చక తప్పడం లేదు. కానీ రాజకీయ ఒత్తిడి లేదంటే కాసుల వ్యామోహమో తెలియదు గాని ఇదిగో ఇక్కడ కనిపిస్తున్న మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే అక్రమ షెడ్డు నిర్మాణం జోరుగా కొనసాగుతున్న మున్సిపల్ కమిషనర్ కి ఇది మాత్రం కనిపించడం లేదు. కమిషనర్ ఒక్కసారి జరా ఇటు నజర్ వేయండి అని అనేక మీడియా కథనాల ద్వారా సమస్యను




ఎత్తిచూపుతున్న కమిషనర్ నవ్వుతూ సమస్యలు దాటేస్తున్నారు..
ప్రధాన రహదారి పక్కన రాంపల్లి వెళ్లే రోడ్డులో ఏదేచ్ఛగా ఇలా అక్రమ షెడ్డు నిర్మిస్తున్న ఎవరూ పట్టించుకోవట్లేదు... వారెవ్వా షెడ్డు నిర్మాణదారుడు ఎహే ఎవరు ఏం చేసుకుంటారు చేసుకోండి నేను మాత్రం ఆపను బరాబర్ అక్రమ షెడ్డు నిర్మాణం చేస్తాను అంటూ దాదాయిజాన్ని చెలాయిస్తున్నాడు... ఇలాంటి అధికారులు ఉన్నంతకాలం ఇలాంటి అక్రమ షెడ్లు రోజురోజుకు పెరుగుతూనే ఉంటాయి..
ఇకనైనా మునిసిపల్ కమిషనర్ నాగారం రాంపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన్నే ఈ అక్రమ సేటు నిర్మాణాన్ని ఆపకుంటే మరిన్ని అక్రమ షెడ్ల నిర్మాణం యదేచ్ఛ గా చేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఇకనైనా నాగారం మున్సిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని బాధితుల కోరుతున్నారు...

# పోలీసులపై కేటీఆర్ ఫైర్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 1**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల తీరుపైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా కలిసి వారితో మాట్లాడారు. పోలీసుల వ్యవహరించిన తీరును అడిగి తెలుసుకున్నారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంపై కేటీఆర్ సీరియస్ అయ్యారు. వెంటనే జిల్లా పోలీస్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహంతో పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని, రేవంత్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలకు దిగుతుందని పరోక్షంగా హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని___ పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటిఆర్ స్పష్టంచేశారు

# రామేశ్వరం కేఫ్ లో పేలుళ్లు

**జయభేరి, చెన్నై, మార్చి 1**

బెంగళూరులోని రామేశ్వరం కేఫ్లో భారీ పేలుడు అలజడి సృష్టించింది. ఈ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యాస్ సిలిండర్ పేలినట్టు అనుమానిస్తున్నారు. భారీ శబ్దం రావడం వల్ల స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. HAL పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. నిత్యం రద్దీతో ఉండే రామేశ్వరం కేఫ్లో ఈ ప్రమాదం జరగడం సంచలనమైంది. గాయపడ్డ వాళ్లలో ముగ్గురు కేఫ్ సిబ్బందితో పాటు ఓ కస్టమర్ ఉన్నట్టు తెలుస్తోంది. మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో కేఫ్లో ఓ బ్యాగ్ పెట్టారని, అందులో పేలుడు పదార్థం ఉందని అనుమానిస్తున్నారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఈ పేలుడు శబ్దానికి స్థానికులు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. కేఫ్ పరిసర ప్రాంతాల్లో గందరగోళం నెలకొంది. పెద్ద ఎత్తున స్థానికులు గుమి గూడారు.

# కేటీఆర్ కు సవాల్ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**


నేను నల్గొండ లో రిజైన్ చేస్తా. కేటీఆర్ సిరిసిల్ల లో రిజైన్ చేయాలి. నేను సిరిసిల్ల లో పోటీ చేసి గెలుస్తా. ఇక కారు షెడ్డు మూసుకోవాలి అంతేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సవాల్ విసిరారు. కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తా అని కేసీఆర్ ప్రకటన చేస్తారా ? నేను సిరిసిల్ల లో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జి లేదు. కేటీఆర్ ఒక చిన్న పిలగాడు. నా స్థాయి కేటీఆర్ ది కాదు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదు. లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి. నాకు క్యారెక్టర్ ఉంది... నా దగ్గర డబ్బులు లేవు. కేటీఆర్ సిరిసిల్లలో 200 కోట్లు ఖర్చు చేసి 30వేల తో గెలుసడా? నేనైతే అలా గెలిస్తే రాజీనామా చేసేవానని అన్నారు.

# సిఎంఆర్ కళాశాలలో స్టూడెంట్ డెవలప్మెంట్ సదస్సు

✍ జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలో ని సీఎంఆర్ గ్రూప్స్ కళాశాలలో స్ట్రీట్ కాజ్ మరియు ఎన్.హెచ్.ఆర్.డి.ఎస్ ఆద్వర్యంలో స్టూడెంట్ డెవలప్మెంట్ (విద్యార్థి నాయకత్వ) సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశం లో ఎన్.హెచ్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు బీవీఆర్ మోహన్ రెడ్డి, జాతీయ కార్యదర్శి ఆనంద్ ఖోట్, సెక్రటరీ జనరల్ దనుంజయ్ సింగ్, హైదరాబాద్ ప్రెసిడెంట్ విపుల్ సింగ్, టీ హబ్ సీఈఓ శ్రీనివాస్ రావు, స్ట్రీట్ కాజ్ సీఈఓ శృతి చంద్ర, సీఎంఆర్ గ్రూప్స్ సీఈఓ అభినవ్ రెడ్డి, ఇన్వెస్కో గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ హెడ్ సుమిత్ర త్యాగరాజన్, ట్యూటోరియల్స్ పాయింట్ డైరెక్టర్ పునీత్ గోయల్ మాట్లాడుతూ.. ఎన్.హెచ్.





ఆర్.డి.ఎస్ అంతర్జాతీయ సంస్థలో పలు స్వచ్ఛంద సంస్థలు, పలు దేశాల ముఖ్యులతో కలిసి 18 వేల మంది సభ్యులతో 40 దేశాల్లో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే తమ ముఖ్య లక్ష్యమన్నారు. విద్యార్థులకు సమాజంలోని ఇండస్ట్రీకి మద్య ఉన్న దూరాన్ని టెక్నాలజీ, నైపుణ్యంతో దగ్గర చేసి విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు కొత్త కోర్సుల్లో నైపుణ్యం ఎంతో అవసరమని, కమ్యూనిటీ స్కిల్, విద్యా వ్యవస్థపై సలహాలు, మెటిరియల్ అందించి వారికి నిష్ణాతులుగా మార్చేందుకు తాము ఎప్పటికి కృషి చేస్తామన్నారు. అనంతరం సదస్సులో డిజిటల్ సంసిద్ధత, వ్యక్తిగత బ్రాడింగ్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, నాయకత్వ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో పలు కళాశాలలకు చెందిన 1700 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచార్ రాపిడో వైస్ ప్రెసిడెంట్ అన్విత్, సీఎంఆర్ఐటీ డైరెక్టర్ జంగారెడ్డి, స్ట్రీట్ కాజ్ సీఓఓ అక్షిత్, హ్యూమన్ క్యాపిటల్ డెలాయిట్ డైరెక్టర్ అగ్నివేష్ ఠాకూర్, సీహెచ్ఐర్వో అమిత్ సాహూ, మేఘన, స్ట్రీట్ కాజ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

✍ జయభేరి, చందంపేట :

చందంపేట మండలంలోని పొగిళ్ళ (చెంచుకాలనీ), రేకులవలయం (చెంచుకాలనీ), పాత కంబాలపల్లి (చెంచు కాలనీ) రేకులగడ్డ, చిత్రియాల, పెద్దమూల, గాగిళ్లపూర్, గన్నెర్ల పల్లి (చెంచుకాలనీ), మానవత్ తండా గ్రామాలలో 2కోట్ల 11లక్షల రూపాయల తో సీసీ రోడ్లు అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. రేకులవలయం లో చెంచులతో మాట్లాడి వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు,
మంచినేటి సమస్యలు, పోడు భూముల సమస్యలు ఎమ్మెల్యే కు విన్నవించగా తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రజల చెంతకు చేరేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల PACS చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, MPP పార్వతి చందునాయక్, ZPTC బుజ్జి లచ్చిరాం నాయక్, దేవరకొండ AMC మాజీ చైర్మన్ వెంకటయ్య గౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి MA సిరాజ్ ఖాన్, తిమ్మాపురం PACS చైర్మన్ శ్రీశైలం యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, PACS వైస్ చైర్మన్ లచ్చిరాం నాయక్, MPTC కోటి లక్ష్మనాయక్, మంజుల మోతిలాల్, రజిత రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు లింగాల వెంకటయ్య, లోకేష్ నాయక్, మద్దిమడుగు రవి, బిక్య నాయక్, రాము నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్, రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎలిజర్ల వెంకులు, సుభాష్ నాయక్, రామావత్ సాయి, కేతావత్ లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# సైకాలజీ పై అవగాహన కార్యక్రమం



✍ జయభేరి, దేవరకొండ :

స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ నందు మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, డాక్టర్ లక్ష్మణ్ సైకాలజిస్ట్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT, RCO లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్, నెహ్రూ యువ కేంద్రం అధికారి బి ప్రవీణ్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానందుని పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించినారు, అనంతరం వారు మాట్లాడుతూ మానసిక శాస్త్రం సైకాలజీ సాహిత్య పరంగా విద్యార్థులు మనోధైర్యం కోల్పోవద్దని, దేనినైనా ఎదుర్కొనే విధంగా మానసికంగా తయారై ఉండాలని, చిన్నచిన్న విషయాలకు ఇబ్బంది మానసికంగా ఇబ్బంది పడకూడదని, మానసిక ధైర్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం విద్యార్థులకు రెండు గంటల పాటు సైకాలజీ గురించి సైకాలజిస్ట్ లక్ష్మణ్ వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో MK నాయక్, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, తాళ్ల సురేష్ ,రాక్ స్టార్ రమేష్ ,చందు ,నవీన్, భావన, ఝాన్సీ, చంద్రశేఖర్, డాన్స్ మాస్టర్ జగన్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డ సందర్శనలో పాల్గొన్న

## మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, గుత్తా అమిత్ రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి తమ స్వార్థ రాజకీయాల కోసం మేడిగడ్డకు మరమ్మత్తులు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్టును బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గుత్త అమిత్ రెడ్డి MLC కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు తదితరులు సందర్శించడం జరిగింది.



# బడ్జెట్కు కౌన్సిల్ ఆమోదం

✍ జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.20.96 కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ అధ్యక్షతన శుక్రవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాములు బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, అమరం హేమంత్ రెడ్డి, వీణ గౌడ్, హంసా రాణి, కో అప్షన్ సభ్యులు జయశ్రీ, దేవేందర్, షహనా భేగం, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, డిఈ దుర్గ ప్రసాద్, ప్రణతి రెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

**సమావేశానికి కౌన్సిలర్ల గైర్హాజరు**

గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి ఐదుగురు బిఆర్ఎస్, ఒక బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ తమ వార్డుల అభివృద్ధికి సహకరించడం లేదని, గత సమావేశాల్లో తీర్మానాలను పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం ప్రజలు తమను ప్రతినిధిగా ఎన్నుకున్నారని కానీ మున్సిపల్ సమావేశాల్లో వార్డు అభివృద్ధి పనుల విషయంలో జాప్యం జరుగుతోందని అందుకే సమావేశంలో పాల్గొనలేదని అన్నారు.

# టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన యువకులు



✍ జయభేరి, మేడ్చల్ :

మండలంలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘనాపూర్ గ్రామ యువకులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను బాసటగా నిలిచారు. ఘనాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 30 మంది పదవ తరగతి విద్యార్థులకు రూ.10 వేల విలువ గల ఆన్ ఇన్ వన్, స్టడీ మెటీరియల్ ను పూర్వ విద్యార్థి కిరణ్, గ్రామ యువకులు భాస్కర్,ఉపేందర్, వినోద్, మనోహర్, శ్రీనాథ్,కిట్టు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. 10 వ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూతరిగుడా నీటి సరఫరా పనులకు రూ.5 లక్షలు

కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు మల్లేష్ ముదిరాజ్



✍ జయభేరి, మేడ్చల్ :

సుతారిగూడ గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి పైప్ లైన్ పగిలిపోవడం వల్ల గ్రామంలో ఏర్పడిన నీటి సమస్యను తీర్చడానికి అధికారులు చర్యలు చేపట్టారు. మంచినీటి సమస్య పరిష్కారానికి గౌడవెల్లి చెరువు అలుగు నుండి వాటర్ ట్యాంక్ వరకు పైప్ లైన్ ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో రూ.ఐదు లక్షలు అంచనా బడ్జెట్ ను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ సూతరిగుడా ప్రజల మంచినీటి సమస్యను తీర్చేందుకు సహకరించిన చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ, వైస్ ఛైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, సంబంధిత అధికారులకు దన్యవాదాలు తెలిపారు.

# ఖాళీ బిందెలతో నిరసన

✍ జయభేరి, ఖమ్మం:


ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వినోబా, నవోదయ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మార్చి నెల ప్రారంభం లోనే ఎండలు మండిపోతున్నాయి. నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నాము. మా గొంతులు ఎండుతున్నా ప్రభుత్వానికి పట్టదా అంటూ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ అధికారులు తమ పాలిట శాపంగా మారారంటు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే తమ కాలనీకి నీళ్ళు, కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.





# అమ్మానాన్న ఇబ్బందిపడ్డారు..

'యానిమల్' సినిమాతో రాత్రికి రాత్రి స్టార్ అయిపోయింది త్రిప్తి డిమ్రీ. అందులోని ఆమె పాత్రపై పలు విమర్శలు కూడా తలెత్తాయి. ఇటీవల ఆ పాత్ర గురించి త్రిప్తి మీడియాతో ముచ్చటించింది. 'ఈ రంగంలో పరిథుల్ని పెట్టుకుంటే అనుకున్నది సాధించలేం. ఎవరో ఏదో అనుకుంటారని ఆలోచిస్తూ కూర్చుంటే చేయాలనుకుంది చేయలేం. అందుకే.. 'యానిమల్'కి ఓకే చెప్పాను. అందులో నా శృంగార సన్నివేశాలు చూసి అమ్మానాన్న ఇబ్బందిగా ఫీలయ్యారు.

ఆ సన్నివేశం సినిమాకు ఎంత అవసరమో వివరించి చెప్పాల్సొచ్చింది. వాళ్లు అర్థం చేసుకున్నారు. 'యానిమల్' వచ్చాక జనం నన్ను గుర్తుపడుతున్నారు. స్టార్‌గా చూస్తున్నారు. దానికి కారణం నేను నటించిన శృంగార సన్నివేశాలు కావు. నా పాత్రలో ఉన్న ఇంటెన్సిటీ. కథలోని పాత్ర కావడంవల్లే నాకీ గుర్తింపు. థ్యాంక్స్ సందీప్‌రెడ్డి వంగా.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డ్రిమీ. ప్రస్తుతం రెండు హిందీ సినిమాలు, రెండు తెలుగు సినిమాలతో బిజీగా ఉందీ అందాలభామ.





# దర్శకధీరుడి క్లారిటీ..

మహేశ్‌బాబు, రాజమౌళి కాంబినేషన్ అనుకున్నప్పటినుంచీ.. ఈ సినిమాపై ఏ చిన్న విషయం బయటకొచ్చినా క్షణాల్లో వైరల్‌గా మారుతున్నది. కొందరైతే.. ఉన్నవీ లేనివీ కూడా కల్పించుకొని మరీ ఈ సినిమాపై వార్తలు రాసేస్తున్నారు. ఈ సినిమాకు 'మహారాజ్' అనే టైటిల్ ఖరారు చేశారనే వార్త రీసెంట్‌గా సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయింది. ఇలాంటి వార్తలన్నింటికీ చెక్ పెట్టేశారు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. తాజాగా ఆయన బళ్లారిలోని అమృతేశ్వర ఆలయ ప్రారంభోత్సవానికి కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ సినిమా గురించి అక్కడి మీడియాతో మాట్లాడారు. 'మహేశ్‌తో సినిమా చేస్తున్నా. త్వరలోనే షూటింగ్ మొదలుకానుంది. పేరైతే ఇంకా ఫైనల్ కాలేదు.' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియోను బాగా వైరల్ అవుతున్నది. ఇక ఈ సినిమా విషయానికొస్తే.. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ట్రజర్ హంట్ మూవీగా దర్శకధీరుడు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడనేది విశ్వసనీయ సమాచారం. మిగతా వివరాలు తెలియాల్సివుంది.



# నక్షత్రాలను ఏకం చేస్తున్న కల్కి

'కల్కి 2898 ఏడీ' సినిమా విషయంలో ఎప్పటికప్పుడు క్రేజీ అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. రీసెంట్‌గా స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా ఈ సినిమా గురించి మాట్లాడారు. 'ఇప్పటివరకూ తెలుగులో ఇలాంటి కథతో సినిమా రాలేదు. ఇది పాన్ ఇండియా సినిమా కాదు.. పాన్ వరల్డ్ సినిమా. ఇండియన్ టాప్‌స్టార్స్ అయిన అమితాబ్, కమల్‌హాసన్, ప్రభాస్‌లకు మాటలు రాసే అదృష్టాన్ని నాకు ఇచ్చింది ఈ సినిమా' అని చెప్పారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఇందులో కథానాయికగా దీపిక పదుకోన్ నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే దుల్కర్ సల్మాన్, పశుపతి, దిశాపటానీ ఇలా పెద్ద పెద్ద స్టార్లు ఇందులో భాగం అయ్యారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కూడా ఇందులో ఓ కీలక పాత్ర పోషించారనేది తాజా వార్త. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. 'సినిమా నిర్మాణాల్లో చాలా మార్పులు వచ్చాయి. వందల కోట్లతో సినిమాలు తీస్తున్నారు. ఆ అంకెలు వింటేనే భయమేస్తుంది. తాజాగా ప్రభాస్ 'కల్కి' సినిమాలో నటించాను. అలాగే మహేశ్‌బాబుతో కూడా ఓ సినిమా చేస్తున్నాను' అని తెలిపారు రాజేంద్రుడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. మే 9న సినిమా విడుదల కానుంది. ఈ లోపు ఇంకెంతమంది ఈ ప్రాజెక్ట్‌లో చేరతారో చూడాలి.



# నేషనల్ క్రష్ కాదు.. ఇంటర్నేషనల్ క్రష్..

రష్మిక ఇమేజ్ దేశం దాటి ఇప్పుడు విదేశాలకు కూడా పాకినట్టుంది. 'పుష్ప', 'యానిమల్' చిత్రాలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ.. క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్ ఫంక్షన్‌లో మన దేశం తరపున పాల్గొనేందుకు జపాన్‌లోని టోక్యోకి వెళ్లింది. అంతే.. టోక్యో ఎయిర్‌పోర్ట్‌లో రష్మికకు అక్కడి అభిమానులు బ్రహ్మరథం పట్టారు. రష్మిక ఫొటోలతో డిజైన్ చేసిన ప్లకార్డులను చూపిస్తూ.. రష్మికకు గ్రాండ్ వెల్కం చెప్పారు. ఈ పరిణామాన్ని చూసి రష్మిక ఆశ్చర్యానికి లోనైంది. ఇక్కడ కూడా ఇంతమంది అభిమానులున్నారంటే నమ్మలేకపోతున్నానంటూ ఆనందం వెలిబుచ్చింది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డుల కార్యక్రమంలో మన దేశం తరపున ప్రాతినిథ్యం వహించే అవకాశం రష్మికను వరించింది. ఈ గౌరవం దక్కించుకున్న తొలి నటిగా రష్మిక నిలవడం నిజంగా గర్వకారణం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com